


# కెరటం న్యూస్

(సామాన్యుడి ఆయుధం)




Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 04 సంచిక :190 | ఆదివారం 13 జులై 2025 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 ఫోన్ : 9441877695

## అడ్రస్ లేని వారికి పదవులిచ్చారు..

**- ఎంపీ రేణుకా చౌదరి**



**న్యూస్ డెస్క్, 12 జులై (కెరటం న్యూస్):** పార్టీలో అంతర్గతంగా ఉన్న సమస్యలను పరిష్కరించుకుని స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ త్వరలోనే ప్రజాక్షేత్రంలోకి వెళ్తామని సీనియర్ కాంగ్రెస్ నేత, రాజ్యసభ ఎంపీ రేణుకా చౌదరి అన్నారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. పదవుల విషయంలో పార్టీలో చాలా అసంతృప్తి ఉందని అన్నారు. రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి రావడానికి కష్టపడిన కార్యకర్తలెవరికీ గుర్తింపు లభించడం లేదని ఆరోపించారు. చుట్టపుచూపుగా వచ్చిన వారికి.. అడ్రస్ లేని వాళ్లకు పదవులు కట్టబెట్టారని ఫైర్ అయ్యారు.

## మీ దోపిడిని 70 ఎంఎంలో చూపిస్తాం..

**బీఆర్ఎస్ పై ఎంపీ చామల విమర్శలు**



**న్యూస్ డెస్క్, 12 జులై (కెరటం న్యూస్):** ప్రజలు తమ దోపిడిని మర్చిపోవాలనే ఉద్దేశంతోనే బీఆర్ఎస్ మళ్లీ తెరమీదకు తెలంగాణ సెంటిమెంట్ ను తీసుకువస్తోందని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి, ఏపీలోని టీడీపీ ప్రభుత్వానికి మధ్య బనకచర్ల విషయంలో ఏదో లింక్ పెట్టి డ్రామా చేస్తున్నారని మండిపడ్డారు.



# కాళేశ్వరం కూలిపోయిందని ఊరికే బద్నాం చేస్తున్నారు

- కాళేశ్వరం కూలిపోయిందని అసత్య ప్రచారం చేస్తున్నారు
- రాజకీయ ప్రయోజనాల కోసం కాళేశ్వరం నీళ్లు ఆపుతున్నారు
- మేడిగడ్డ కూలిపోయిందంటే మోటార్లు ఎలా నడుస్తున్నాయి?
- కాళేశ్వరం ప్రాజెక్టుపై అసెంబ్లీలో చర్చకు సిద్ధం
- కేసీఆర్‌కి మంచి పేరు రావద్దని నీటి పంపకాలను ఆపుతున్నారు: హరీశ్‌రావు

**న్యూస్ డెస్క్, 12 జులై (కెరటం న్యూస్):** కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందనే కాళేశ్వరం నుంచి నీళ్లు ఆపుతున్నారని భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. కాళేశ్వరం కూలిపోయిందని ఊరికే బద్నాం చేస్తున్నారని మండిపడ్డారు. సిద్దిపేటలో 167 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు.

"వర్షాలకు గోదావరిలో 8 లక్షల క్యూసెక్కులు వృథాగా పోతున్నాయి. మోటార్లు ఆన్ చేయకుండా రాజకీయాలు చేస్తున్నారు. మోటార్లు ఆన్ చేస్తే వారం రోజుల్లో రంగనాయకసాగర్ నిండిపోతుంది. మేడిగడ్డ కూలితే మోటార్లు, లారీలు ఎలా నడుస్తున్నాయి? రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌లు కాళేశ్వరంలో భాగం కావా? ఇవేమీ చూడకుండా కాళేశ్వరం కూలిపోయిందని అసత్య ప్రచారం చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అసెంబ్లీలో చర్చపెడితే.. మీరేం చేశారో.. మేమేం చేశామో మాట్లాడుకుందాం.

## అందువల్లే రేవంత్ సీఎం అయ్యారు

**: మంత్రి సంచలన వ్యాఖ్యలు**



రేవంత్ రెడ్డి కి సీఎం పదవి రావడానికి కారణాలు ఇవే అంటూ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సంచలన వ్యాఖ్యలు చేసారు. 2023 తెలంగాణ శాసనసభ ఎన్నికలలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో పార్టీ 64 సీట్లతో ఘన విజయం సాధించిందని, సీఎం అభ్యర్థిగా రేవంత్ ను ప్రకటించినప్పుడు అన్నిరకాలుగా సహాయ సహకారాలు అందించాలని నిర్ణయించుకున్నామని పేర్కొన్నారు.

## నేడే ఉజ్జయిని మహంకాళి బోనాలు

- **పట్టు వస్త్రాలు సమర్పించనున్న సీఎం రేవంత్ రెడ్డి**



సికింద్రాబాద్ లోని ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర జులై 13 నుండి 15 వరకు ఘనంగా జరగనుంది. ఈ బోనాల జాతరలో సీఎం రేవంత్ రెడ్డి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు.

## ఆదాయం వచ్చే పంటల సాగుపై దృష్టి సారించాలి

**రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల**

- నాణ్యమైన పామాయిల్ మొక్కలను మాత్రమే రైతులు నాటేలా చర్యలు
- నవంబర్ నాటికి పామాయిల్ ఫ్యాక్టరీ ప్రారంభించాలి
- పామాయిల్ సీడ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ పూర్తి చేయాలి
- జిల్లాలో వక్క తోట సాగుకు ప్రయోగాత్మకంగా చర్యలు



## ఏ పార్టీలో ఉండి మాట్లాడుతున్నవ్..



**బీఆర్ఎస్ లో ఉన్న దెయ్యాలు ఎక్కడికెల్లినయ్: టీపీసీసీ చీఫ్**

**న్యూస్ డెస్క్, 12 జులై (కెరటం న్యూస్):** కవిత ఏ పార్టీలో ఉండి మాట్లాడుతున్నారో అర్థం కావట్లేదన్నారు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్. బీఆర్ఎస్ లో ఉన్న దెయ్యాలు ఎక్కడికెళ్లాయో కవిత చెప్పాలన్నారు. కాంగ్రెస్ చేసిన పనిని కవిత తన ఖాతాలో వేసుకోవాలని చూస్తోందన్నారు.పదేళ్లు అధికారంలో ఉన్న కవిత బీసీల గురించి ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు మహేశ్ కుమార్ .

ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం బీసీ కోటా పెంచామన్నారు మహేశ్ కుమార్. 42 శాతం రిజర్వేషన్ పై కాంగ్రెస్ చారిత్రాత్మ క నిర్ణయం తీసుకుందన్నారు. ఆర్డినెన్స్ తీసుకొచ్చి ప్రభుత్వం ముందుకెళ్తుందని చెప్పారు. ఎవరెన్ని చెప్పినా.. బీసీ కోటా విషయంలో కాంగ్రెస్ చాంపియన్ అని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ బీసీలను మోసం చేసిందని విమర్శించారు. బీసీ కోటాపై విపక్షాలు కలిసి రావాలన్నారు. బీసీ కోటాపై ఎవరు ఏం చేస్తున్నారో ప్రజలు చూస్తున్నారని అన్నారు.

## కాంగ్రెస్ తోనే రాష్ట్రాభివృద్ధి.. బీసీ రిజర్వేషన్లు ఘనత మాదే : కోమటిరెడ్డి



## ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై కేబినెట్ సబ్ కమిటీ వేయాలి: ఈటల

- పర్మినెంట్ ఉద్యోగుల్లా జీతాలు, హెల్త్ కార్డులు ఇవ్వాలి
- జీఎస్టీ వసూలు అన్యాయం – ఔట్ సోర్సింగ్ ఉద్యోగులపై అధిక భారం పడుతోందన్న ఈటల
- ఏజెన్సీ వ్యవస్థ రద్దు చేయాలి – ఉద్యోగ భద్రత కల్పించాలని స్పష్టం చేసిన ఈటల
- 20 ఏళ్లుగా పనిచేస్తున్నా ఉద్యోగ భద్రత లేని దుస్థితి – "పిల్లనివ్వడం లేదు" అన్న ఈటల



## ఇది పనిచేసే ప్రభుత్వం కాదు..

**వెంటే ఉండి పని చేయించుకోవాల్సిందే..!**

**ప్రచారం తప్ప సేవలు లేవు**

- స్కూటీలు, నగదు, బంగారం హామీలు అన్నీ వాయిదా!
- ఇందిరమ్మ కమిటీలు కాంగ్రెస్ కార్యకర్తలతో నిండి ఉన్నాయి
- రేషన్ బియ్యం నాణ్యతలేమి, బస్సుల కొరత – సేవల్లో ఘోరం – రాష్ట్ర ప్రభుత్వంపై కవిత ఫైర్



## బిల్లు పెండింగ్‌లో ఉంటే గవర్నర్ ఆమోదిస్తారా?



**న్యూస్ డెస్క్, 12 జులై (కెరటం న్యూస్):** బీసీల విషయంలో కాంగ్రెస్ , బీఆర్ఎస్ ద్వంద్వవైఖరితో వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు బీజేపీ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్. కాంగ్రెస్ పంపిన బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉంది అది తేలకముందే ఆర్డినెన్స్ తీసుకురావడంలో మతలబు ఏమిటి? అని ప్రశ్నించారు. కేంద్రం మీద నిందలు వేసేందుకు ఈ ప్రయత్నం చేస్తున్నారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ..'బీసీలను తమ ప్రయోజనాల కోసం రాజకీయ అస్త్రాలుగా కాంగ్రెస్, బీఆర్ఎస్ వాడుకుంటున్నాయి. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రపతి వద్దకు బిల్లు పంపి చేతులు దులుపుకుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల కోసం మంత్రివర్గ తీర్మానం చేయడం బీసీలను వంచించడమే.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించుకుంటేనే అభివృద్ధి - రేవంత్ రెడ్డి



**న్యూస్ డెస్క్, 12 జులై (కెరటం న్యూస్):** సమాఖ్య విధానంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పరం గౌరవించుకున్నప్పుడే రాష్ట్రాలు అభివృద్ధి పథంలో నడుస్తాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఎస్. మహేంద్ర దేవ్ ముఖ్యమంత్రి ని జూబ్లీహిల్స్ నివాసంలో శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధి కోసం చేపట్టిన, చేపడుతున్న వివిధ పథకాలు, ప్రాజెక్టులతో రాష్ట్ర ఆర్థిక స్థితిగతులను ముఖ్యమంత్రి ఆయనకు వివరించారు. కేంద్రం, రాష్ట్రాలు పరస్పరం సహకరించుకున్నప్పుడే రాష్ట్రాలు అభివృద్ధి చెంది తద్వారా దేశం పురోభివృద్ధి సాధిస్తుందని చెప్పారు. హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించామని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంపై ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు.

"రాష్ట్రంలో పారిశ్రామిక రంగంతో పాటు సేవల రంగం అభివృద్ధి కోసం పలు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు ఆవలివైపున రీజినల్ రింగ్ రోడ్డు నిర్మిస్తామని చెప్పారు రేవంత్. . ఔటర్ రింగ్ రోడ్డుకు రీజినల్ రింగ్ రోడ్డుతో అనుసంధానం చేస్తూ రేడియల్ రోడ్లను ప్రతిపాదించామని మౌలిక సదుపాయాల కల్పనపై వివరాలు తెలిపారు.

తెలంగాణ అధిక వడ్డీలకు తీసుకున్న రుణాలపైన ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. అధిక శాతం వడ్డీల కారణంగా తిరిగి చెల్లింపులు భారంగా మారి రాష్ట్రాభివృద్ధి కుంటుపడుతోందన్నారు. వడ్డీలు చెల్లించడం కోసమే రాష్ట్ర ఆదాయం ఖర్చు చేయాల్సి వస్తోందన్నారు.. అధిక వడ్డీకి తీసుకున్న రుణాలపైన వడ్డీ తగ్గించుకోవటానికి ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా పాల్గొన్నారు.

## అందువల్లే రేవంత్ సీఎం అయ్యారు

### : మంత్రి సంచలన వ్యాఖ్యలు

**న్యూస్ డెస్క్, 12 జులై (కెరటం న్యూస్):** రేవంత్ రెడ్డి కి సీఎం పదవి రావడానికి కారణాలు ఇవే అంటూ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సంచలన వ్యాఖ్యలు చేసారు. 2023 తెలంగాణ శాసనసభ ఎన్నికలలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో పార్టీ 64 సీట్లతో ఘన విజయం సాధించిందని, సీఎం అభ్యర్థిగా రేవంత్ ను ప్రకటించినప్పుడు అన్నిరకాలుగా సహాయ సహకారాలు అందించాలని నిర్ణయించుకున్నామని పేర్కొన్నారు. సీఎం పదవిలోకి వచ్చాక రేవంత్ రెడ్డి దూరదృష్టి, తీసుకునే నిర్ణయాలు రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతున్నాయని తెలిపారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం గణనీయమైన పురోగతి సాధిస్తోందని, ముఖ్యంగా హైదరాబాద్‌ను గ్లోబల్ టెక్ హబ్‌గా మార్చేందుకు ఆయన చేస్తున్న కృషిని శ్రీధర్ బాబు ప్రశంసించారు.

డిజిటల్ తెలంగాణ మిషన్, రీజనల్ రింగ్ రోడ్ , హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-2, మూసీ పునరుద్ధరణ ప్రాజెక్టు వంటి కీలక ప్రాజెక్టులను వేగవంతం చేయడంలో ఆయన నిబద్ధత ప్రశంసనీయం అన్నారు. అలాగే రేవంత్ నాయకత్వంలోని ప్రభుత్వం పారదర్శకత, సమానత్వం, ప్రజల సంక్షేమంపై దృష్టి సారించిందని తెలియజేశారు.

## ఇది పనిచేసే ప్రభుత్వం కాదు..

**న్యూస్ డెస్క్, 12 జులై (కెరటం న్యూస్):** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ పర్యటనలో పాల్గొన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, తెలంగాణ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనను టార్గెట్ చేసిన ఆమె, ఈ ప్రభుత్వం ప్రజలకు సేవ చేయడం కంటే ప్రచారానికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోందని ఆరోపించారు. రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి తరచూ వెళ్లే వ్యక్తిగా, రాష్ట్రానికి తక్కువ సమయాన్ని కేటాయిస్తున్నారని విమర్శించారు. ఎన్నికల ముందు అమ్మాయిలకు స్కూటీలు, పెళ్లికి లక్ష రూపాయల నగదు, తులం బంగారం ఇస్తామని చేసిన హామీల్లో ఏ ఒక్కదాన్ని కూడా ఈ ప్రభుత్వం నెరవేర్చలేదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల కమిటీలు మొత్తం కాంగ్రెస్ కార్యకర్తలతోనే నిండి ఉన్నాయని ఆరోపించిన కవిత, సీఎం సొంత జిల్లా అయిన మహబూబ్ నగర్‌లో అంబులెన్సులకు డీజిల్ లేక అస్తవ్యస్త పరిస్థితులు నెలకొన్నాయని మండిపడ్డారు.

రేషన్ షాపుల్లో పంపిణీ చేస్తున్న సన్న బియ్యంలో 50 శాతం వరకు నాణ్యతలేని దొడ్డుబియ్యమే ఉండటం దారుణమని వ్యాఖ్యానించిన ఆమె, దీనిని ఆధారాలతో నిరూపిస్తామని చెప్పారు. మరోవైపు ఉచిత బస్సు ప్రయాణాల పేరుతో గ్రామాలకు వెళ్లే బస్సులను తక్కువ చేశారని, ఫ్రీ పథకాలు అందిస్తామనే చెప్పి సేవలు కట్ చేసిన దారుణ పాలన ఇది అని విమర్శించారు. ఇప్పటికే ఈ ప్రభుత్వం రెండు లక్షల కోట్ల రూపాయల అప్పు చేసి రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టిందని కూడా ఆమె ఆరోపించారు. ఇది పనిచేసే ప్రభుత్వం కాదు... ప్రజలే వెంటే ఉండి పని చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని హేళన చేసిన కవిత, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఓటేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## మీ దోపిడి 70 ఎంఎంలో చూపిస్తాం.. బీఆర్ఎస్ పై ఎంపీ చామల విమర్శలు




**న్యూస్ డెస్క్, 12 జులై (కెరటం న్యూస్):** ప్రజలు తమ దోపిడిని మర్చిపోవాలనే ఉద్దేశంతోనే బీఆర్ఎస్ మళ్లీ తెరమీదకు తెలంగాణ సెంటిమెంట్ ను తీసుకువస్తోందని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి, ఏపీలోని టీడీపీ ప్రభుత్వానికి మధ్య బనకచర్ల విషయంలో ఏదో లింక్ పెట్టి డ్రామా చేస్తున్నారని మండిపడ్డారు. శనివారం గాంధీ భవన్ లో మీడియాతో మాట్లాడిన ఆయన బీఆర్ఎస్ కోరుతున్నట్లు అసెంబ్లీలో కెమెరాలన్నీ మీ వైపే ఉంచుతామని అయితే అబద్ధాలు చెప్పొద్దని షరతు విధిస్తున్నానన్నారు. మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎందుకు దివాళా తీసిందో శాఖల వారీగా చర్చకు సిద్ధం అన్నారు. మీ 10 ఏళ్ల పాలనకు, మా 18 నెలల పాలకు తేడాను న్యాయనిర్ణేతలేనన్నారు. అసెంబ్లీ వాయిదా మేమేస్తామో మీరే వేయిస్తారో ప్రజలు చూస్తారన్నారు. అసెంబ్లీకి చర్చకు రావాలని పిలుస్తుంటే చర్చకు రాకుండా సీఎం రేవంత్ రెడ్డిని దూషిస్తున్నారని మండిపడ్డారు.

దోపిడిని 70 ఎంఎంలో చూపిస్తాం:

నీటి వాటాల విషయంలో పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నాయకులు ఏ గాడిద పళ్లు తోమారని దుయ్యబట్టారు. తెలంగాణలో అనేక మంది తెలివైన ఉన్నవాళ్లు ఉన్నా వారికి అవకాశం ఇవ్వకుండా కేసీఆర్, హరీశ్ రావు మాత్రమే ఇరిగేషన్ శాఖకు మంత్రులుగా పని చేశారన్నారు. కృష్ణా నీటి వాటాల విషయంలో తెలంగాణకు అన్యాయం చేసిందెవరు అని నిలదీశారు. ముఖ్యమంత్రి హోదాను అనుభవించిన కేసీఆర్ ప్రజల తీర్పును అంగీకరించి ప్రతిపక్ష నాయకుడిగా అసెంబ్లీకి రావాలి కదా అని నిలదీశారు. కేసీఆర్ కు ఓపిక లేకపోతే ఎల్పీ హోదాను మిగతా వారికి ఇవ్వొచ్చుకదా అని ప్రశ్నించారు. తన కొడుకుకో అల్లుడికో ఆ అవకాశం ఇచ్చి వారికి ఇంత ప్రవర్తన కూడా నేర్పాలన్నారు. మంత్రులు, సీఎంను, దళిత స్పీకర్ ను అవహేళన చేసి అసెంబ్లీలో రచ్చ రచ్చ చేసి అసెంబ్లీ బయటకు వచ్చి గగ్గోలు చేస్తున్నారన్నారు. మీపదేళ్ల దోపిడిని 70 ఎంఎంలో చూపిస్తాం అసెంబ్లీకి రావాలన్నారు.

## 'కాంగ్రెస్ కుట్ర.. బిల్లు పెండింగ్‌లో ఉంటే గవర్నర్ ఆమోదిస్తారా?

మొదటి పేజీ తరువాయి

షెడ్యూల్-9లో పొందుపరిస్తేనే రిజర్వేషన్లకు రక్షణ ఉంటుంది. మీరు పంపిన బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉంది. అది తేలకముందే ఆర్డినెన్స్ తీసుకురావడంలో మతలబు ఏమిటి?. రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో బిల్లు ఉంటే గవర్నర్ ఆమోదిస్తారా?. ఒకవేళ ఆమోదించిన కోర్టులలో నిలబడతాయా?.

కాంగ్రెస్ పార్టీ చేసిన కుల సర్వే తప్పులతడకగా ఉంది. కేంద్రం మీద నిందలు వేసేందుకు ఈ ప్రయత్నం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇంగిత జ్ఞానం లేకుండా వ్యవహరిస్తుంది. బుర్ర వెంకటేశం నేతృత్వంలోని డెడికేటెడ్ కమిషన్ గణాంకాలు ఎందుకు బయట పెట్టడం లేదు?. ఎంతమంది బీసీలు ఉన్నారనే లెక్క ముఖ్యం కాదు. బీసీ కులాల్లో ఎంతమందికి రాజకీయ ప్రాతినిధ్యం దక్కిందో చెప్పాలి. ఈ వివరాలను దాచిపెట్టడం బీసీలను మోసం చేయడమే అవుతుంది.

వికాస్ కిషన్ వర్సెస్ మహారాష్ట్ర కేసులో రిజర్వేషన్లు కల్పించడం రాష్ట్రాలకు స్వేచ్ఛ ఇస్తూ సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. అయితే దీనికి ట్రిపుల్ టెస్ట్ అవసరమని సుప్రీం వెల్లడించింది. 50% రిజర్వేషన్లకు మించి వద్దని సుప్రీంకోర్టు చెబుతోంది. దాన్ని అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తుందో చెప్పాలి. నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ తగ్గించి వారికి అన్యాయం చేసింది. కామారెడ్డి డిక్లరేషన్లు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామన్న హామీ ఏమైంది? అని ప్రశ్నించారు.

## అడ్రస్ లేని వారికి పదవులిచ్చారు.. ఎంపీ రేణుకా చౌదరి హాట్ కామెంట్స్



న్యూస్ డెస్క్, 12 జులై (కెరటం న్యూస్): పార్టీలో అంతర్గతంగా ఉన్న సమస్యలను పరిష్కరించుకుని స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ త్వరలోనే ప్రజాక్షేత్రంలోకి వెళ్తామని సీనియర్ కాంగ్రెస్ నేత, రాజ్యసభ ఎంపీ రేణుకా చౌదరి అన్నారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. పదవుల విషయంలో పార్టీలో చాలా అసంతృప్తి ఉందని అన్నారు. రాష్టంలో పార్టీ అధికారంలోకి రావడానికి కష్టపడిన కార్యకర్తలెవరికీ గుర్తింపు లభించడం లేదని ఆరోపించారు. చుట్టపుచూపుగా వచ్చిన వారికి.. అడ్రస్ లేని వాళ్లకు పదవులు కట్టబెట్టారని ఫైర్ అయ్యారు. అసలుసిసలైన కార్యకర్తలకు అన్యాయం జరిగితే మాత్రం తాను ఊరకునేది లేదని రాష్ట్ర అధినాయత్వానికి ఆమె వార్నింగ్ ఇచ్చారు. ఖమ్మం ఇలాఖాలో ముగ్గురు మంత్రులు ఉన్నారని.. పార్టీని బలోపేతం చేయకుండా ఏం చేస్తున్నారని మండిపడ్డారు. తాను ఖమ్మం జిల్లా ఆడబిడ్డనని.. నన్నపేది ఎవరని ఫైర్ అయ్యారు. పార్టీ పదవుల విషయంలో తనకే అసంతృప్తిగా ఉందని.. ఇక సాధారణ కార్యకర్తలకు ఉండదా అని కామెంట్ చేశారు. స్థానిక ఎన్నికల్లోపు పార్టీలో అసంతృప్తి అన్న మాట వినపడకుండా చేయాలని ఆమె రాష్ట్ర అధినాయకత్వంతో పాటు పార్టీ హైకమాండ్‌కు రేణుక చౌదరి విజ్ఞప్తి చేశారు.

## నేడే ఉజ్జయిని మహంకాళి బోనాలు.. పట్టు వస్త్రాలు సమర్పించనున్న సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి

సోమవారం రంగం (భవిష్యవాణి) కార్యక్రమంతోపాటు అమ్మవారి అంబారీ (ఏనుగు ఊరేగింపు) కూడా జరగనుంది. లక్షలాది భక్తులు హాజరయ్యే ఈ ఆషాఢ మాస ఉత్సవంలో మహిళలు అమ్మవారికి బోనం (మట్టికుండలో వండిన అన్నం, బెల్లం, పసుపు, కుంకుమతో అలంకరించిన సమర్పణ) అర్పిస్తారు.

ఈ వేడుకలో భారీ రద్దీని నియంత్రించేందుకు ఆలయం చుట్టూ 2 కిమీ మేర ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. దాదాపు 1,600 మంది పోలీసులతో భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు. 70 సీసీటీవీ కెమెరాలతో నిరంతర నిఘా ఏర్పాట్లు చేసారు. ప్రతీ ఏటా ఈ జాతరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర నుండి ఇసుకవేస్తే రాలనంత మంది భక్తులు హాజరవుతారు.

## హిందీ భాష పెద్దమ్మ ఎలా అవుతుంది? పవన్‌పై ప్రముఖ రచయిత ఫైర్



**న్యూస్ డెస్క్, 12 జులై (కెరటం న్యూస్):** జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై ప్రముఖ రచయిత, తెలంగాణ సాహిత్య అకాడమి మాజీ చైర్మన్ నందిని సిధారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పవన్ కల్యాణ్ హిందీ పెద్దమ్మ లాంటిదని, తెలుగు తల్లి లాంటిది అంటున్నాడని మరి ఇంగ్లీష్ పెద్ద పెద్దమ్మనా? అని ప్రశ్నించారు. అలా అనుకుంటే 2వేల సంవత్సరాల చరిత్ర కలిగిన భాష తెలుగు భాష అని కేవలం 700 సంవత్సరాల చరిత్ర గల భాష హిందీ అని అన్నారు. ముందు పుట్టింది తెలుగు భాషనా, హిందీ భాషనా అని ప్రశ్నించారు. పవన్ కల్యాణ్ లాంటి వాళ్లు కేవలం రాజకీయ సమీకరణాల్లో భాగంగా ఇలా చేస్తున్నారన్నారు. పవన్ కల్యాణ్ తెలుగు వాడు అయ్యుండి ఒక భాషను రుద్దే ప్రయత్నం చేయడానికి కనీసం చరిత్ర అయినా తెలుసుకుని ఉండాలన్నారు.

అంతే కాకుండా రాధాకృష్ణ కొత్త పలుకుల పేరిట రాసిన వ్యాసం లో హెడ్డింగ్ బీఆర్ఎస్ ను రాజకీయంగా విమర్శించినట్లుగా పెట్టి, లోపల తెలంగాణ అస్థిత్వాన్ని అస్థిరపరిచే రాతలు రాశాడన్నారు. చంద్రబాబు చెప్పుచేతల్లో ఉండే పత్రికలు, నాయకులు ఆ దిశగా పావులు కదుపుతున్నారని మండిపడ్డారు. ఇప్పుడిప్పుడే తెలంగాణ, ఆంధ్ర అనే భావన లేకుండా అందరు సంతోషంగా ఉన్నారంటూ కొత్తపలుకులో రాశారని, తెలంగాణ, ఆంధ్ర భావన లేకుండా సంతోషంగా ఉన్నది కేవలం రాధాకృష్ణ, రేవంత్ రెడ్డి వారి గురువు చంద్రబాబు మాత్రమే అని ఎద్దేవా చేశారు.

ఇప్పుడిప్పుడే ప్రభుత్వం వచ్చింది ఎందుకు మాట్లాడాలి అని మౌనంగా ఉంటే మన లోగోలో కాకతీయ తోరణం మాయమైందని, తెలంగాణ తల్లి చేతిలో బతుకమ్మ మాయమైందని మండిపడ్డారు. భారత దేశ చిత్రపటంలో తెలంగాణ పటమే తీసేశారని వ్యాఖ్యానించారు. ఇవన్నీ ఏదో అనుకోకుండా జరిగిన ఘటనలు కావని, చాలా పక్కా ఆలోచనలతో కుట్ర పూరితంగా చేసినవే అని అన్నారు. తెలంగాణ వచ్చింది ఇంకెక్కడి తెలంగాణ వాదం అని సమైఖ్య వాదులు అనుకుంటే పొరపాటు అవుతుందన్నారు. తెలంగాణ ప్రాంతీయ అస్థిత్వం మీదనే రాష్ట్రం ఏర్పడిందని చెప్పారు. తెలంగాణ ప్రజలు ఈ కుట్రల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.

## కాళేశ్వరం కూలిపోయిందని ఊరికే బద్నాం చేస్తున్నారు: హరీశ్‌రావు

మొదటి పేజీ తరువాయి

కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందనే కాళేశ్వరం నుంచి నీళు ఆపుతున్నారు. రెండు పిల్లర్లకు మరమ్మతులు చేస్తే ఆరు నెలల్లో నీళ్లు ఇవ్వొచ్చు. మేం ప్రశ్నించడంతోనే కల్వకుర్తి మోటార్లు ఆన్ చేశారు. నాట్లకు నాట్లకు మధ్య కేసీఆర్ రైతుబంధు ఇచ్చారు. ఓట్లకు ఓట్లకు మధ్య మీరు రైతుభరోసా ఇస్తున్నారు. రైతుభరోసాను ఎలా కోత పెడదామనే చూస్తున్నారు" అని హరీశ్‌రావు ఆరోపించారు.

## కాంగ్రెస్ తోనే రాష్ట్రాభివృద్ధి.. బీసీ రిజర్వేషన్లు ఘనత మాదే : కోమటిరెడ్డి



న్యూస్ డెస్క్, 12 జులై (కెరటం న్యూస్): పేదల సంక్షేమం కోసమే రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందన్నారు మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి. బీసీ రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత తమదేనన్నారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, సన్నబియ్యం ఇస్తున్నామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు అండగా ఉండాలని కోరారు.

నల్లగొండ జిల్లా దండంపల్లి లో రూ. 8 కోట్ల వ్యయంతో ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు మంత్రులు పొన్నం ప్రభాకర్,కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. రవాణా శాఖ నుంచి ఏ అవసరమున్న నల్గొండ జిల్లాకు అధిక నిధులు ఇవ్వాలన్నారు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.

ఉచిత బస్సు వల్ల ప్రతి ఒక్కరు హైదరాబాద్ వెళ్తుండటంతో బస్సుల్లో ప్రయాణికుల రద్దీ పెరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి 200 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని చెప్పారు. రూ.6 వేల కోట్లు ఆర్టీసీకి ప్రభుత్వం చెల్లించిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడంలో పొన్నం ప్రభాకర్ కేబినెట్ లో కొట్లాడరని చెప్పారు. బీసీ రిజర్వేషన్ కాంగ్రెస్ చారిత్రాత్మక నిర్ణయమని చెప్పారు.

## ఏ పార్టీలో ఉండి మాట్లాడుతున్నవ్.. బీఆర్ఎస్ లో ఉన్న దెయ్యాలు ఎక్కడికెళ్లినయ్: టీసీసీ చీఫ్

న్యూస్ డెస్క్, 12 జులై (కెరటం న్యూస్): కవిత ఏ పార్టీలో ఉండి మాట్లాడుతున్నారో అర్థం కావట్లేదన్నారు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్. బీఆర్ఎస్ లో ఉన్న దెయ్యాలు ఎక్కడికెళ్లాయో కవిత చెప్పాలన్నారు. కాంగ్రెస్ చేసిన పనిని కవిత తన ఖాతాలో వేసుకోవాలని చూస్తోందన్నారు.పదేళ్లు అధికారంలో ఉన్న కవిత బీసీల గురించి ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు మహేశ్ కుమార్ .

ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం బీసీ కోటా పెంచామన్నారు మహేశ్ కుమార్. 42 శాతం రిజర్వేషన్ పై కాంగ్రెస్ చారిత్రాత్మ క నిర్ణయం తీసుకుందన్నారు. ఆర్డినెన్స్ తీసుకొచ్చి ప్రభుత్వం ముందుకెళ్తుందని చెప్పారు. ఎవరెన్ని చెప్పినా.. బీసీ కోటా విషయంలో కాంగ్రెస్ చాంపియన్ అని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ బీసీలను మోసం చేసిందని విమర్శించారు. బీసీ కోటాపై విపక్షాలు కలిసి రావాలన్నారు. బీసీ కోటాపై ఎవరు ఏం చేస్తున్నారో ప్రజలు చూస్తున్నారని అన్నారు. ఎన్నికల్లో చ్చిన హామీలను నెరవేరుస్తున్నామని తెలిపారు మహేశ్ కుమార్.

స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందుకోసం పంచాయతీరాజ్ చట్టం--2018కి సవరణలు చేయాలని, త్వరలోనే ఆర్డినెన్స్? జారీ చేయాలని నిర్ణయించింది. సర్పంచ్, ఎంపీటీసీ స్థానాలకు మండలం యూనిట్ గా.. ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలకు జిల్లా యూనిట్ గా.. జెడ్పీ చైర్?పర్సన్లకు రాష్ట్రం యూనిట్ గా రిజర్వేషన్లు ఖరారు చేయనున్నారు.

## ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై కేబినెట్ సబ్ కమిటీ వేయాలి: ఈటల



న్యూస్ డెస్క్, 12 జులై (కెరటం న్యూస్): పర్మినెంట్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఏ రకంగా కమిటీలు వేశారో ఆదే రకంగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం మంత్రి వర్గ ఉపసంఘం వేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. ఈ రాష్ట్రంలో పర్మినెంట్ ఉద్యోగులు ఎంత మంది ఉన్నారో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు కూడా అంతే మంది ఉన్నారని.. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పని చేయకపోతే కొన్ని శాఖలు పూర్తిగా పని చేయని పరిస్థితులు ఉన్నాయని చెప్పారు. శనివారం ఇందిరాపార్క్ దర్నాచౌక్ లో చేపట్టిన తెలంగాణ ఔట్ సోర్స్ ఉద్యోగుల మహా ధర్నాకు ఈటల సంఘీభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

సర్వీస్ సెక్టార్ కు జీఎస్టీ అన్యాయం:

తమ న్యాయమైన డిమాండ్ల సాధనకోసమే శనివారం శనివారం ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు రోడెక్కారని వీరికి ఈపీఎఫ్, పీఎఫ్ తో పాటు హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు సర్వీస్ సెక్టార్ కింద వస్తాయని సర్వీస్ సెక్టార్ కింద పని చేసే ఉద్యోగులకు సర్వీస్ ట్యాక్స్ వసూలు చేయడం అన్యాయం అన్నారు. ప్రైవేట్ సెక్టార్ విషయం ఎలా ఉన్నా ప్రభుత్వ సంస్థల్లోని ఔట్ సోర్సింగ్ ఎజెన్సీ జీఎస్టీ రద్దుకు పార్టీలకు అతీతంగా కృషి చేస్తానన్నారు. ఈ జీఎస్టీ విషయంలో తప్పకుండా ప్రస్తావిస్తానని నేను ఏ పార్టీలో ఉన్నాననే అంశంతో సంబంధం లేకుండా పార్టీ పరంగా, వ్యక్తిగతంగా ఈ విషయాన్ని ప్రస్తావిస్తానన్నారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. నూటికి నూరు శాతం ఏజెన్సీల వ్యవస్థ పోవాలని దీనిపై తాను గతంలో ఆర్థిక మంత్రిగా ఉన్న సమయంలోనే నేను ఈ ప్రతిపాదన పెట్టానని కానీ మధ్యలో ఈ కథ ఏందని తేసేయించారని చెప్పారు. పర్మినెంట్ ఉద్యోగులకు ఏ రకంగా మొదటి వారంలో జీతాలు వస్తున్నాయో ఆ రకంగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు ఇవ్వాలని, రెన్యువల్స్ ఆటోమెటిక్ గా జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు.

పిల్లనివ్వడం లేదు:సోర్సింగ్ ఉద్యోగులలో చాలా మంది 20 ఏళ్లకు పైగా ఆయా శాఖలలో పని చేస్తున్నారని వారిని పర్మినెంట్ ఉద్యోగులు వచ్చారనే కారణంతో ఉద్యోగాలలో నుంచి తీసేస్తే వారంతా ఇంటిబాట పట్టడం తప్ప మరో గత్యంతరం లేదన్నారు. వీళ్లకు వేతనంతో కూడిన సెలవులు, పర్మినెంట్ ఉద్యోగుల మాదిరిగా హెల్త్ కార్డులు లేవని పెళ్లి చేసుకుందామంటే పిల్లను ఇచ్చే పరిస్థితి లేదని ఈటల అన్నారు. ఓ వైపు కుటుంబం పోషణకు భారం పెరిగిపోతుంటే మరో వైపు కొన్ని శాఖలు మాత్రం గ్రాండ్ ఇస్తే తప్ప ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఉందని విమర్శించారు. ఔట్ సోర్సింగ్ సమయపాలన లేదని ఆఫీసులలోని చిన్న స్థాయి నుంచిపై స్థాయి పర్మినెంట్ ఉద్యోగులందరికీ వీరి పట్ల చిన్నచూపు ఉంటోందని వాళ్లు చేయాల్సిన పనులు కూడా వీళ్లచేతనే చేయిస్తున్నారన్నారు. శనివారం తాపీ మేస్త్రీకి రోజుకు రూ .1500, పారకాడికి రూ. 1200 కూలి ఉంటే పీహెచ్ డీ చదివిన వారికి రూ. 1500 జీతం ఉంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరి శ్రమశక్తిని తాను కించపరచడం లేదన్నారు.

## త్రివేణి లో ఘనంగా జరిగిన ఎన్నికల ప్రక్రియ, ఇన్వెస్టర్ సెర్మని



**ఖమ్మం ఎడ్యుకేషన్, 12 జులై (కెరటం న్యూస్):** ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో ఈరోజు హౌస్ ఎలక్షన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ పి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులను నాలుగు రంగుల పేర్లతో అనగా చత్రపతి శివాజీ బ్లూ హౌస్, రాజరాజ నరేంద్ర గ్రీన్ హౌస్, శ్రీకృష్ణదేవరాయ రెడ్హౌస్, గణపతి దేవా ఎల్లో హౌస్ లాగా విభజిస్తారని ఈ ఈ హౌస్లలో ఉన్న విద్యార్థిని విద్యార్థులు వారి హౌస్ లకు సంబంధించి లీడర్స్ ,కో – లీడర్స్, ట్రెజరర్ మొదలైన బాధ్యతలను నిర్వర్తించడానికి తమ తోటి విద్యార్థుల నుండి ఎంపిక చేసుకుంటారు. ఈ ఎంపిక ప్రక్రియ మాక్ పోలింగ్ లాగా నిర్వహిస్తామని ఇందులో ఆయా బాధ్యతలను స్వీకరించడానికి ముందుకు వచ్చిన విద్యార్థినీ విద్యార్థుల చేత ముందుగా నామినేషన్ ప్రక్రియ ఆ తర్వాత ఎన్నికల గుర్తు కేటాయింపు ఆపైన ప్రచారం ఇది పూర్తయిన తర్వాత ఎన్నికల ప్రక్రియ ఈ రకంగా ఒక ఎన్నిక ఏ విధంగా జరుగుతుందో విద్యార్థుల్లో అవగాహన తీసుకొస్తామని అన్నారు. ఎన్నికైన విద్యార్థు లు తమ తమ బాధ్యతల్లో సంవత్సరమంతా కొనసాగుతారని అన్నారు. ఎన్నికల్లో గెలుపొందిన విద్యార్థులకు ఇన్వెస్టర్ సెర్మనీ ద్వారా వారి వారి బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి గారు మాట్లాడుతూ ఈ ప్రక్రియ ఎన్నికల ప్రక్రియను పోలి ఉండడం మూలంగా విద్యార్థిని విద్యార్థులు ఎన్నికల ప్రక్రియ పట్ల అవగాహన పెంచుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ,ముస్తఫా మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు నాయకుల ప్రాధాన్యత ప్రశ్నార్థకం



**ఖమ్మం టౌన్, 12 జులై (కెరటం న్యూస్):** ఖమ్మం స్థానిక గట్టయ్య సెంటర్ ఐఎన్ టీయూసీ అధ్యక్షులు నారాల నరేష్ మోహన్ నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఖమ్మం నగర కాపు నాయకుల సమావేశంలో మున్నూరుకాపుల మనుగడ రాజకీయపార్టీలలో ప్రశ్నార్థకంగా మారిందని ఖమ్మం జిల్లాలో అత్యధికంగా ఉన్న మున్నూరు కాపుల కు జిల్లా లో నామినేటెడ్ పోస్టుల విషయంలో అన్యాయం జరుగుతుందని ఈ విషయమై జిల్లా మంత్రులు చొరవ తీసుకొని తగిన న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆర్ జేసీ కృష్ణ, కొత్త సీతారాములు, కనకం జనార్దన్, మూల గుండ్ల శ్రీహరి, మదూరి ప్రసాద్, ఎర్ర అప్పారావు, మేకల నాగేంద్ర, మదూరి సైదా రావు, జంగిలి రమణ, మాటేటి రవి, గంగిశెట్టి శ్రీను, సంపతం నరసింహారావు, నరసింహారావు,బాకీని శ్రీను, పద్మం వెంకటేశ్వర్లు తిరుమలశెట్టి జయప్రకాష్, పాల నాగేశ్వరరావు, దేవరపల్లి ప్రసాద్, పోతగాని రమణ, గడ్డం రమేష్, అన్నం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నవాజ్ జంగ్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

### ఆవాజ్ ఖమ్మం త్రీ టౌన్ నాయకులు షేక్ హిమామ్ డిమాండ్.



**ఖమ్మం టౌన్, 12 జులై (కెరటం న్యూస్):** తెలంగాణ సాగునీటిపారుదల పితామహుడు ఎన్నో అద్భుత కట్టడాలను నిర్మించిన గొప్ప ఇంజనీర్ మీర్ అలీ నవాజ్ జంగ్ బహుదూర్ అంత గొప్ప వ్యక్తి జయంతి ఉత్సవాలను ప్రభుత్వం విస్మరించిందని అవాజ్ ఖమ్మం త్రీ టౌన్ నాయకులు షేక్ హిమామ్ అన్నారు. శనివారం ఆవాజ్ ఖమ్మం 3 టౌన్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణలో ఎన్నో సాగునీటి ప్రాజెక్టులకు మరియు హైదరాబాదు నగరంలో ఎన్నో చారిత్రాత్మక భవనాల కట్టడాలకు రూపశిల్పి అయిన ప్రముఖ ఇంజనీర్ మీర్ అలీ నవాజ్ జంగ్ జయంతిని ప్రభుత్వమే లాంచనప్రాయంగా జరపాలి కానీ ఎక్కడా కూడా ప్రభుత్వం అలాంటి ఉత్సవాలను జరపలేదు 2014లో తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆయనకు ఇంజనీర్ల దినంగా ప్రకటించారు కానీ ఎక్కడా కూడా ప్రభుత్వపరంగా జయంతి ఉత్సవాలు గాని నివాళులర్పించడం కానీ ఆయన గుర్తు చేసుకోవడం గానీ జరగడం లేదు ఎన్నో సాగునీటి ప్రాజెక్టులు నిర్మించిన అతను ఎన్నో చారిత్రాత్మక కట్టడాలకు ఇంజనీర్ గా ఉండి చేసినటువంటి నవాజ్ జంగ్ ను మరిచిపోవడం చాలా బాధాకరం చాలా విచారకరం ఇప్పటికైనా ప్రభుత్వాలు ఆలోచించి నవాజ్ జంగ్ జయంతి ఉత్సవాలను ప్రభుత్వపరంగా లాంచనంగా జరపాలని అలాగే పాఠ్యాంశాలలో ఆయన జీవిత చరిత్రను ఆయన కట్టిన కట్టడాలను పాఠ్యాంశంగా రూపొందించాలని భవిష్యత్ తరాలకు అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఆదాయం వచ్చే పంటల సాగుపై దృష్టి సారించాలి

**రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల**

**నాణ్యమైన పామాయిల్ మొక్కలను మాత్రమే రైతులు నాటేలా చర్యలు**

**నవంబర్ నాటికి పామాయిల్ ఫ్యాక్టరీ ప్రారంభించాలి**

**పామాయిల్ సీడ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ పూర్తి చేయాలి**

**జిల్లాలో వక్క తోట సాగుకు ప్రయోగాత్మకంగా చర్యలు**







**కొణిజర్ల, 12 జులై (కెరటం న్యూస్):** రైతులు ఆదాయం వచ్చే పంటల సాగుపై దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.మంత్రివర్యులు, శనివారం కొణిజెర్ల మండలం, అంజనాపురం గ్రామంలో నిర్వహించిన మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ డ్రైవ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి పాల్గొన్నారు. ఆయిల్ పామ్ మొక్కల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రైతుల సందేహాలను శాస్త్రవేత్త డాక్టర్ ఎన్.వి. ప్రసాద్ నివృత్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులకు డ్రిప్ సౌకర్యం త్వరితగతిన ఏర్పాటు చేయాలని, ఆయిల్ పామ్ పంట సాగు లాభాలను వివరిస్తూ పంట విస్తీర్ణం పెరిగేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఆయిల్ పామ్ మొక్కలు నాటే సమయంలో తప్పనిసరిగా గుంతలు 2 ఫీట్ల వరకు తవ్వాలని అన్నారు. ఆయిల్ పామ్ మొక్కల నర్సరీ నుంచి నాణ్యమైన మొక్కలను మాత్రమే రైతులకు అందించాలని, నర్సరీలో ఉన్న లోపాలను పూర్తి స్థాయిలో తొలగించాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. పామాయిల్ మొక్కల నాణ్యతను వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. పామాయిల్ ఫ్యాక్టరీ నవంబర్ నాటికి ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రారంభించాలని, ఆ దిశగా పనులు పూర్తి చేయాలని అన్నారు. రిఫైనరీ పనులు కూడా స్థానికంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. ఫ్యాక్టరీ త్వరగా ఏర్పాటు చేయడం వల్ల స్థానికంగా ఉపాధి లభించడంతో పాటు ప్రభుత్వానికి, రైతులకు ఆదాయం అధికంగా లభిస్తుందని అన్నారు. సీడ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు కూడా ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారాలు అందిస్తామని అన్నారు. దేశంలో ఎక్కడా సీడ్ ఫ్యాక్టరీ లేదని, మన దగ్గర ఏర్పాటు చేసేలా రాష్ట్ర ముఖ్యమంత్రి దావోస్ లో ఒప్పందం చేసుకున్నారని, అవసరమైన భూమి రైతులకు ఎటువంటి నష్టం లేకుండా సేకరించేలా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

మన దగ్గర రెండు, మూడు ఎకరాలలో పామాయిల్ పంట సాగు చేస్తే మల్టీ నేషనల్ కంపెనీలో పని చేస్తే లభించే ఆదాయం కంటే ఎక్కువ సంపాదించే ఆస్కారం ఉంటుందని అన్నారు. ఆధునిక సాంకేతిక వినియోగిస్తూ పామాయిల్ దిగుబడి పెరిగేలా చూడాలని అన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా వక్క మొక్కలు నాటామని అన్నారు. మన దగ్గర పొలాలలో వక్క తోటలు పండించడానికి ప్రయోగాత్మకంగా చర్యలు తీసుకున్నామని అన్నారు. రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 18 నెలల కాలంలో లక్షా ఐదు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామని అన్నారు. 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు విడుదల చేశామని అన్నారు.

మే నెలలో కురిసిన వర్షాలతో కొంత మంది రైతులు పంట సాగు ప్రారంభించారని, ప్రస్తుతం వారికి ఇబ్బంది కలగకుండా సీతారామ ఎత్తిపోతల పథకం నుంచి జలాలను నాగార్జున సాగర్ ఆయకట్టుకు సరఫరా చేసేందుకు నిర్ణయించి నేడు విడుదల చేశామని అన్నారు. రైతులు వరి కు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని అన్నారు. ప్రస్తుతం తాను వక్క తోట సాగు చేస్తున్నానని, ఈ పంట 60 సంవత్సరాల పాటు దిగుబడి ఇస్తుందని, తన సాగు బాగా జరిగితే మిగిలిన రైతులకు కూడా ఈ పంట విస్తరించేలా ప్రభుత్వం నుంచి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నేడు జరిగిన పామాయిల్ ప్లాంటేషన్ కార్యక్రమం విజ్ఞాన వేదికగా ఉపయోగపడిందని అన్నారు. పామాయిల్ పంట సాగు సంబంధించి చేసే పొరపాట్లు, వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి క్లుప్తంగా వీడియోలు తయారు చేసి వాట్సప్, యూట్యూబ్ ద్వారా అవగాహన కల్పించాలని అన్నారు.

పామాయిల్ పంటకు ఖమ్మం జిల్లా పెట్టింది పేరని, ప్రస్తుత వానాకాలం సీజన్ లో 7500 ఎకరాలలో పామాయిల్ పంట విస్తరణ లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇప్పటి వరకు 4 వేల ఎకరాల్లో పామాయిల్ పంట విస్తీర్ణం చేశామని, మరో 3 వేల ఎకరాల్లో పంట విస్తీర్ణకు హార్టికల్చర్, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు ఉన్న వారి ఇబ్బందులను మంత్రి ఆదేశాలు మేరకు పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఆదాయం పెంచే పంటల వైపు రైతులు దృష్టి సారించాలని, మన దగ్గర ఆదర్శవంతమైన రైతులు ఉన్నారని, మంచి పంటల సాగుకు మనం ముందుంటూ ఇతర ప్రాంతాలకు ఆదర్శవంతంగా ఉండాలని, పామాయిల్ సాగులో రైతులకు జిల్లా యంత్రాంగం తరుపున సంపూర్ణ సహకారం అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ రైతులు నమ్మకంతో పామాయిల్ పంట సాగు చేస్తున్నారని, చిన్నకారు రైతులకు నాణ్యమైన మొక్కలను అందించాలని, రైతులు నష్టపోకుండా చూసుకోవాలని, క్షేత్ర స్థాయిలో రైతులకు అధికారులు అందుబాటులో ఉండాలని అన్నారు.

రైతులకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి ఫ్యాక్టరీ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఫ్యాక్టరీ నిర్మాణానికి అవసరమైన సహాయ, సహకారాలు పూర్తి స్థాయిలో అందిస్తామని, ఇప్పటికే 18 సంవత్సరాలు గడిచిందని, ఫ్యాక్టరీ ప్రారంభం ఇంకా ఆలస్యం చేయవద్దని ఎమ్మెల్యే అన్నారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ మంత్రి ప్రోత్సాహంతో తాను కూడా 25 ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు చేయడం జరిగిందని అన్నారు. ఆయిల్ పామ్ పంట పై అవగాహన కార్యక్రమాలు రెగ్యులర్ గా పెట్టాలని అన్నారు. తిరుమలాయ పాలెం మండలంలో రైతులు పామాయిల్ వైపు ఆసక్తి చూపుతున్నారని, ఆ ప్రాంతానికి నాగార్జున సాగర్, భక్త రాందాసు నుంచి సాగు నీళ్ళు వస్తాయని, సీతారామ ప్రాజెక్టు కూడా లింక్ అవుతుందని పుష్కలంగా నీరు అందుబాటులో ఉంటుందని, ఇక్కడ పెద్ద ఎత్తున పామ్ ఆయిల్ పంటలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. పామాయిల్ పంట సాగు సబ్సిడీ విడుదల, డ్రిప్ ఏర్పాటుకు ఎటువంటి లిమిట్ పెట్టకుండా ఉండాలని అన్నారు. 5 ఎకరాల కంటే ఎక్కువ విస్తీర్ణంలో కూడా ఆయిల్ పామ్ సాగు



ప్రోత్సాహకాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఎం.వి. మధుసూదన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, కొణిజర్ల మండల తహసీల్దార్ అరుణ, విద్యుత శాఖ అధికారులు, సంబంధిత శాఖ అధికారులు, శాస్త్రవేత్త డాక్టర్ ఎన్.వి. ప్రసాద్, గోద్రెజ్ అగ్రోవెట్ ప్రతినిధులు, అగ్రి హార్టికల్చర్ సొసైటీ సలహాదారు నల్లమల వెంకటేశ్వర రావు, ప్రజాప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి




**ఖమ్మం టౌన్, 12 జులై (కెరటం న్యూస్):** అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, రాజీవ్ యువ వికాస పథకం క్రింద రుణాలివ్వాలని, సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలనీ కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నందిపాటి మనోహర్, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ పిట్టల రవి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఎన్నెస్పీ క్యాంప్ లోని మంచికంటి ఫంక్షన్ హాల్ లో జరిగిన జిల్లాస్థాయి సామాజిక శిక్షణా తరగతులలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీలు అర్హులకు కాకుండా కాంగ్రెస్ కార్యకర్తలకు కేటాయించి నిజమైన పేదలకు అన్యాయం చేస్తున్నారని వారు విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు జిల్లాలోని పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లపై మరొకసారి అధికారులు సర్వే చేసి అర్హులైన పేదలకు ఇవ్వాలని ప్రభుత్వం వారు డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ పీఠిక లోని మౌళిక విషయాలైన సెక్యులర్, సోషలిజం పదాలను తొలగింపుకు కుట్రలు పన్నుతున్నారని దుయ్యబట్టారు. రెండు రోజుల పాటు ఖమ్మంలో జరిగిన కెవిపిఎస్ జిల్లా సామాజిక శిక్షణా తరగతులకు సంఘం జిల్లా అధ్యక్షులు ముత్తమాల ప్రసాద్ ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు. ఈ క్లాసులలో కెవిపిఎస్ జిల్లా నాయకులు పాపిట్ల సత్యనారాయణ, కొమ్ము శ్రీను, కర్లకుంట నరేష్, పగిడి కత్తుల నాగేశ్వరరావు, కొలికపోగు సర్వేశ్వరరావు, నోముల పుల్లయ్య, చెరుకుపల్లి వీరభద్రం, లత, నందిపాటి పావని, ఏపూరి వర కుమార్, పగిడిపల్లి వెంకట్రావు, మేడి బిక్షం, సద్గుర్తి సంజీవరావు, కట్టకూరు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కొండా విశ్వేశ్వరరెడ్డి వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి



**వైరా టౌన్, 12 జులై (కెరటం న్యూస్):** తెలంగాణ రాష్ట్రం లో వరి సాగు అవసరం లేదు, యూరియా వినియోగం వద్దు అని బహిరంగ ప్రకటన చేసిన చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వరరెడ్డి వ్యాఖ్యలు గర్హనీయం అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు,పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు అన్నారు, వైరా బ్రాహ్మణపల్లి, గండగలపాడు గ్రామం లో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు సదస్సులు నిర్వహించారు,తొలిత వైరా రిజర్వాయర్ రూప శిల్పి మీర్ అలీ నవాజ్ జంగ్ బహుదుర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా రాంబాబు, చలపతిరావు మాట్లాడుతూ దేశంలో వరి ఉత్పత్తి లో నెంబర్ వన్ స్థానం లో తెలంగాణ రాష్ట్రం ఉందని, ఇతర రాష్ట్రాల కు, విదేశీ ఎగుమతులు కు సహకారం అందించాల్సిన కేంద్ర లో అధికారం లో ఉన్న బిజెపి పార్లమెంటు సభ్యుడు వరి సాగు పై అసహనం వ్యక్తం చేయడం తోపాటు ఆహారం లేక ఎవరు చావడం లేదు అని పేర్కొన్నారు అని అన్నారు, మిర్చి, పత్తి పంట పెట్టుబడులు పెరిగి గిట్టుబాటు ధరలు లేక రైతులు నష్టపోతున్నారు అని అందుకే స్వల్ప కాలంలో తక్కువ పెట్టుబడి తో వరి ధాన్యం పండించే అవకాశం ఉండటం, మద్దతు ధర కు ప్రభుత్వ కొనుగోలు ప్రక్రియ కూడా తెలంగాణ రాష్ట్రంలో ఉండటం, ఉచిత విద్యుత్ పథకం తో వరి సాగు విస్తీర్ణం పెరిగిందని దిగుబడులు కూడా ఆశించిన మేరకు ఉండటంతో రైతులు వరి సాగు వైపు ఉన్నారు అని అలాంటిది కొండా విశ్వేశ్వరరెడ్డి వరి రైతులు ఆత్మ అభిమానం దెబ్బ తినే విధంగా మాట్లాడడం తగదని వరి పంట సాగు పైన చేసిన వాఖ్యలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు, అమెరికా, భారత్ వాణిజ్య ఒప్పందాల్లో వ్యవసాయ రంగం మినహాయింపు ఇవ్వాలని అందుకు భారత ప్రభుత్వం అమెరికా ఒత్తిడికి లొంగకుండా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు, పైడిపల్లి సాంబశివరావు, పైడిపల్లి నాగేశ్వరరావు, ఇమ్మడి వీరభద్రం, నారికొండ అమరేంద్ర, పల్లె బోయిన కృష్ణ, సంక్రాంతి నర్సయ్య, యనమద్ది రామకృష్ణ, కామినేని రవి, చిత్తారు మురళి, సైదా, సైదులు, కోటేశ్వరరావు, కొండల రావు, వడ్లమూడి మధు తదితరులు పాల్గొన్నారు.

# సుజాతనగర్ మండలంలో వనమా రాఘవ విస్తృత పర్యటన



**కొత్తగూడెం, 12 జులై (కెరటం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్రరావు పలు కుటుంబాలను మర్యాదపూర్వకంగా కలిసి నూతనగా పెళ్లయిన దంపతులకు పట్టు వస్త్రాలు అందించడం జరిగింది. సర్వారం గ్రామపంచాయతీ సర్పంచ్ శారద రాము కుమారుడు దంపతులను ఆశీర్వదించడం జరిగింది. సర్వారం బిఆర్ఎస్ నాయకులు జరుపుల కుమార్ కుటుంబ సభ్యులకు మర్యాదపూర్వకంగా కలిసి నూతన వస్త్రాలు అందించారు. సింగభూపాలెం సర్పంచ్ కృష్ణ చైతన్య కుటుంబ సభ్యులను దంపతులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో మండలంలో నూతనగా పెళ్లయిన దంపతులకు అదేవిధంగా బిఆర్ఎస్ కార్యకర్తలను కుటుంబాలను పమర్శించి యోగక్షేమం తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేంద్రరావుతో పాటు కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, మాజీ ఉర్దూగర్ చైర్మన్ అన్వర్ పాషా, పాల్వంచ మహిళా అధ్యక్షురాలు మంజుల, కొత్తగూడెం మాజీ కౌన్సిలర్ అంబుల వేణు, మాజీ సర్పంచ్ బానోతు లక్ష్మణ్, నున్న వెంకన్న, మామిడాల సాంబశివరావు, గాజుల కృష్ణ, ఆవాల కార్తీక్, కత్తి బాలకృష్ణ, బూరుగు ఇస్తారయ్య, మాసిన శ్రీకాంత్, గరిక వెంకటనారాయణ, బాలాజీ నాయక్, భీముడు కుమార్, కరాటే శ్రీనివాస్, బొందుల శ్రీధర్, హైమత్, శ్యాంసుందర్ రెడ్డి,

# కేఎల్ఆర్ చిరస్మరణీయుడు

## రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**కొత్తగూడెం, 12 జులై (కెరటం న్యూస్):** ప్రముఖ విద్యావేత్త కెఎల్ఆర్ మరణించినా, వేలాదిమంది విద్యార్థుల్లో చిరస్మరణీయుడని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. కేఎల్ఆర్ విద్యాసంస్థల ఫౌండర్, చైర్మన్ డాక్టర్ కాటిరెడ్డి లక్ష్మారెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా కాంట్రాక్టర్స్ కాలనీలోని ఫార్మసీ కళాశాలలో కె ఎల్ ఆర్ విగ్రహానికి కొత్వాల పూలమాల వేసి నివాళులర్పించారు. కేఎల్ఆర్ సతీమణి నాగమణి, కుమారుడు సిద్ధార్థ, కుమార్తె సింధు, మేనల్లుడు మధుసూదన్ రెడ్డి, సోదరులు శంకర్ రెడ్డి, గోవిందరెడ్డిలను పరామర్శించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాలోని వేలాదిమంది విద్యార్థులను మేధావులుగా తీర్చిదిద్దిన వ్యక్తి కె ఎల్ ఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె షాబీర్ పాషా, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాల్వ భాస్కరరావు, కాల్వ ప్రకాష్ రావు, రియాల్టర్ మురళి, తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలి

## సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు




**ఖమ్మం టౌన్, 12 జులై (కెరటం న్యూస్):** ప్రభుత్వ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం అయింది అని, ప్రజల్లో వ్యతిరేకత వుంది అని, రాబోయే కాలంలో ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలి అని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు. శనివారం సిపిఎం ఖమ్మం వన్ టౌన్, టూ టౌన్ కమిటీల ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరగబోయే రాజకీయ శిక్షణా తరగతులు పార్టీ జిల్లా ఆఫీస్ లో ప్రారంభం అయ్యాయి. ముందుగా పార్టీ జెండాను జిల్లా సీనియర్ నాయకుడు %ూ% సుబ్రహ్మణ్యం కుమార్ ఆవిష్కరణ చేశారు ఈ క్లాసులకి ప్రిన్సిపాల్ గా సీపీఎం పార్టీ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్ వ్యవహరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చేముందు స్విసు బ్యాంకులో ఉన్న నల్ల డబ్బులు వెలికి తీసి ప్రజల ఖాతాలలో ఒక్క కుటుంబానికి రూ.15 లక్షల రూపాయలు వేస్తానని చెప్పాడు అంతేకాకుండా నిరుద్యోగులకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ఆయన చెప్పిన ప్రకారం ఇప్పటివరకు 22 కోట్లు ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉందని కానీ ఎక్కడ కూడా ప్రభుత్వ ఉద్యోగాల కేంద్రం నోటిఫికేషన్లో ఒక్కటి కూడా పడలేదు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రాకముందు ఆరు గ్యారెంటీ ల పేరుతోటి హామీలు ఇవ్వడం జరిగింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలోవిఫలం మయ్యాడు. అని తెలిపారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 2000 పెన్షన్ను 4000 రూపాయలు పెంచుతానని పెంచలేదు. అని విమర్శించారు కొత్తరేషన్ కార్డు ఇస్తానని అవి కూడా ఇవ్వలేదు. మహిళలకు 2500 రూపాయలు చొప్పున నెలకు ఇస్తానని చెప్పడం జరిగింది. డబల్ బెడ్ రూమ్ ఇల్లులు, ఐదు లక్షల రూపాయల లోను, ఇళ్ల స్థలాలు లేనివారికి ఇళ్ల స్థలాలు ఇస్తానని చెప్పడం జరిగింది అని ఇలాంటి ముఖ్యమైన హామీలను అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుంది. అని విమర్శిస్తున్నారు కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన వాగ్దానాలను అమలు చేసే వరకు ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన అన్నారు. అనంతరం మధ్యాహ్నం క్లాస్ ను పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్ బోధించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, పార్టీ వన్ టౌన్ కార్యదర్శి నాగులు మీరా, టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు నర్రా రమేష్, బేగం, భద్రం తదితరులు పాల్గొన్నారు

# శ్రామికులకు ఎర్ర జెండానే అండ

● వందేళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్న చరిత్ర సిపిఐది ● పాల్వంచ సమగ్రాభివృద్ధి, పారిశ్రామికీరణలో సిపిఐ పెద్దన్న పాత్ర. ● నియోజకవర్గ అభివృద్ధి పార్టీ మరింత విస్తరణకు తోడ్పడాలి. ● జిల్లా, రాష్ట్ర మహాసభలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి ● సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ● ఉల్లాసంగా సిపిఐ పాల్వంచ పట్టణ 19వ మహాసభ



**పాల్వంచ, 12 జులై (కెరటం న్యూస్):** పట్టణ పేదలకు, శ్రామికులకు ఎర్ర జెండానే అండ అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం స్థానిక లారీ అసోసియేషన్ హాల్ నందు సీపీఐ పాల్వంచ పట్టణ 19వ మహాసభ నిర్వహించారు. తొలుత మహాసభలు ప్రారంభం సూచికగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన ప్రతినిధుల సభలో కూనంనేని మాట్లాడుతూ వందేళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్న చరిత్ర సీపీఐ కు ఉందని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, నిరంతరం సమరశీల పోరాటాలు సాగిస్తున్న సిపిఐ ఒక ప్రాంతానికో, ఒక వర్గానికో పరిమితమైన పార్టీ కాదని స్పష్టం చేశారు. కార్మిక, కర్షక, ప్రజల కోసం, ప్రజా హక్కుల కోసం రాజీలేని పోరాటాలు చేసే సత్తా కమ్యూనిస్టులకే ఉంది అన్నారు. దేశ స్వాతంత్ర్య కోసం, పాలక వర్గాల ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతర ఉద్యమాలతో ప్రజా చైతన్యాన్ని రగిలించిన పార్టీ సిపిఐ ఎన్నో త్యాగాలు చేస్తూ బ్రిటీష్ కాలం నుండి సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలకు, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉండేందుకు ఏర్పడిందని స్పష్టం చేశారు. అప్పటి రజాకార్ల, భూస్వాముల, పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి దొరలను, దేశ్‌ముఖ్‌లను తరిమికొట్టి లక్షలాది ఎకరాల భూమిని పంచి బాంచన్ దొర నీకాల్మోకుత అని బతికే బడుగు బలహీన జీవులు బందూకులు పట్టించి గెరిల్లా రైతాంగ పోరాటం నడిపించిన చరిత్ర సీపీఐదన్నారు. అధికారం ఉన్నా లేకున్నా ప్రజా హక్కుల పరిష్కారమే ధ్యేయంగా ఉద్యమిస్తున్న పార్టీ సిపిఐ అన్నారు. 100ఏండ్ల సుధీర్ఘ ప్రస్తానంలో సిపిఐ నిర్వహించిన పోరాటాలు, ఉద్యమాలతో ప్రజలకు, కార్మికవర్గానికి అనేక హక్కులు, సౌకర్యాలు సాధించి పెట్టిట్టామని, ఎందరో అమరవీరులు నేలకొరిగారని, మరెందరో ప్రజలకోసం తమ జీవితాలను త్యాగం చేశారని వారి ఆశయాలను సాధించేందుకు పార్టీ శ్రేణులు అనునిత్యం శ్రమించాలని కోరారు. ఉద్యమాలు నిర్వహించి నిర్మాణపరంగా గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు పార్టీని బలోపేతం చేసే విషయంలో ప్రతి కార్యకర్త కృషిమరువ లేనిదన్నారు. తనను నమ్మి అత్యధిక ఓటు వేసి గెలిపించి ప్రజలు ఆశించిన అభివృద్ధి సహకారం చేయటమే తన లక్ష్యమని తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా నిలిపేందుకు ప్రతి చిన్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నాట్లు, మరింత అభివృద్ధి చేసేందుకు నిరంతరం శ్రమిస్తున్నానని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి పార్టీ మరింత విస్తరణకు తోడ్పడాలి అని పిలుపునిచ్చారు. ఉప్పుశెట్టి రాహుల్, బండి నాగేశ్వరరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావు, వాడే లక్ష్మీ అధ్యక్షతన జరిగిన మహాసభలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, నరటి ప్రసాద్, కల్లూరి వెంకటేశ్వర్లు, మున్నా లక్ష్మీకుమారి, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు గుండాల నాగరాజు, వి పద్మజ, డీ సుధాకర్, ప్రజాసంఘాల నాయకులు వీసంశెట్టి విశ్వేశ్వరరావు, వర్క అజిత్, చెన్నయ్య, శనగారపు శ్రీనివాసరావు, నరహరి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి సునీల్, నిమ్మల రాంబాబు, కోరే కృష్ణ, ఎస్ఏ రెహమాన్, కాసర్ల రామారావు, ఎస్.కె గౌస్ పాషా, మదుపు ఉపేంద్ర చారి, కుర్రు రమేష్, సత్యనారాయణ, బిక్కులాల్, పద్మ, లక్ష్మీ, రాకేష్, రవి, వెంకట్రామయ్య, శాఖ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# పిల్లల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించాలి

## టూ టౌన్ సిఐ డీ. ప్రతాప్



**కొత్తగూడెం, 12 జులై (కెరటం న్యూస్):** విద్యార్థులు నాయకత్వ లక్షణం అలవర్చుకోవడంతో పాటు జవాబుదారితనాన్ని కచ్చితంగా పాటించేలా తయారు చేయాలని కొత్తగూడెం టూ టౌన్ ఇన్స్పెక్టర్ డి.ప్రతాప్ అన్నారు . శనివారం చుంచుపల్లి మండలం రుద్రంపూర్ సెయింట్ జోసెఫ్ హైస్కూల్లో 'విద్యార్థులకు నాయకత్వ బాధ్యతల అప్పగింత' (ఇన్వెస్టిచర్ సెర్మనీ)పై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టూ టౌన్ ఇన్స్పెక్టర్ డి.ప్రతాప్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు, ముందుగా విద్యార్థులు పాఠశాల ప్రిన్సిపాల్ కు, ముఖ్యఅతిథికి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. అంకితభావం, చిత్తశుద్ధితో పాటు నాయకత్వ విలువలను పెంపొందంచుకునేందుకు కృషి చేయాలన్నారు. ప్రపంచానికి నైతికత, దూరదృష్టి కలిగిన నాయకత్వం అవసరమని, నిరంతర అభ్యసనంతో నైపుణ్యాలను పెంపొందించుకొని నాయకత్వ లక్షణాలను మెరుగుపర్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా స్కూల్ పీపుల్ లీడర్ (విద్యార్థి, విద్యార్థిని) క్లబ్ జనరల్ సెక్రెటరీ అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ నాలుగో తరగతి నుండి పదో తరగతి వరకు (గ్రీన్ ,రెడ్ ,హెల్లో, బ్లూ) గ్రూపుల కెప్టెన్లను ఎన్నుకొని వారి చేత ముఖ్యఅతిథి ప్రమాణస్వీకారం చేయించారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బ్రదర్ జేరో మియాస్, బ్రదర్ దయాబాన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

